# అభివృద్ధికి పట్టం కట్టాలి

- ప్రజల ఆశీర్వాదంతో మౌలిక వసతుల కల్పన
- గోదావరి జలాలతో నర్సంపేట డివిజన్ సస్యశ్యామలం
- వందశాతం సీసీ, తారు రోడ్ల నిర్మాణం
- ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నాం
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ నుంచి 150 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక

నల్లబెల్లి, అక్టోబర్ 18: గత పాలకుల హయాంలో కనీస సౌకర్యాలకు నోచుకోని నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దానని, ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బోల్లోనిపల్లె, శనిగరం గ్రామాల నుంచి 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ, బీజేపీకి రాజీనామా చేసి బుధవారం పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. బోల్లోనిపల్లెలో సర్పంచ్ తిప్పని సృజన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆశీర్వాదంతో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తాను.. కేవలం నాలుగున్నరేళ్లలోనే డివిజన్ రూపురేఖలు మార్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు సాగునీరందించి సస్యశ్యామలం చేశానన్నారు. ఒకప్పుడు గుక్కెడు తాగు నీటికి అల్లాడిపోయిన ప్రజలకు సీఎం కేసీఆర్ సహకారంతో ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూనే విద్య, వైద్యాన్ని నియోజకవర్గంలోని పేదప్రజలకు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో మెడికల్ కాలేజీ మంజూరు చేయించి, ఏటా వందమంది డాక్టర్లను తయారు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా మండలంలోని కన్నారావుపేట 58 సర్వే నంబర్‌లో 45 ఎకరాల స్థలంలో హర్టికల్చర్ రీసోర్స్ సెంటర్‌ను మంజూరు చేయించినట్లు వెల్లడించారు. దీంతో రైతులకు మరింత మేలు జరుగనుందన్నారు. ప్రతి గ్రామానికి వందశాతం సీసీ, తారు రోడ్లు నిర్మించినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ బోల్ల శ్రీలత, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌చార్జిలు గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, తంగెల్ల రవీందర్‌రెడ్డి, భట్టు సాంబయ్య, ఆకుల సాంబరావు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు తిప్పని రవీందర్, జనగాం నాగేశ్వర్‌రావు, నూనె చిరంజీవి, జక్క అశోక్, నీలం సుమన్, రవి, మాదాసు రాజు, గంగారపు అనిల్‌తోపాటు మరో 150 కుటుంబాలు ఉన్నాయి.



చెన్నారావుపేట: బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

### బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ గ్రామ అధ్యక్షుడు

ఖానాపురం: మండలంలోని దబీర్‌పేటకు చెందిన బీజేపీ గ్రామ అధ్యక్షుడు గాదెం చిన్న రాజాలు మండలకేంద్రంలో బీఆర్‌ఎస్‌లో చేరాడు. ఈ సందర్భంగా అతడికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీకి ఆదరణ లేదన్నారు. తెలంగాణ సర్కారు చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా చాలామంది బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, రాజు, సొసైటీ డైరెక్టర్ రవీందర్‌రావు, ఎంపీటీసీ శంకర్, వేణుకృష్ణ పాల్గొన్నారు.

### 'అభివృద్ధిని ఎవరూ ఆపలేరు'

చెన్నారావుపేట: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అక్కల్‌చెడలో రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పెద్ది హాజరై మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశానని, మరో అవకాశం కల్పిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది బీఆర్‌ఎస్సేనని ధీమా వ్యక్తం చేశారు. అక్కల్‌చెడ గ్రామంలో రూ. 4 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ రాష్ట్ర నాయకులు, మండల ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, యూత్ మండలాధ్యక్షుడు కృష్ణచైతన్య, నాయకులు బద్దూనాయక్, అమీనాబాద్ పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, చెన్నారావుపేట సర్పంచ్ కే మల్లయ్య పాల్గొన్నారు.

**IN THE COURT OF The Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA**

O.S.No. 88 of 2022

Between:
Canara Bank, Kazipet Branch,
represented by its Branch Manager
...Plaintiff

AND

Mr. Peesari Suresh and Others
...Defendants

To:
D1: Sri Peesari Suresh S/o Meghanath, R/o H.No. 4-6-18, Kumarpally, Hanamkonda, Warangal.
D2: Sri K. Shravan Kumar S/o Veeraiah, R/o H.No. 2-6-1355, Bhavani Nagar, Hanamkonda, Warangal.
D3: Sri Sirimalla Akhil Kumar S/o Vijaya Bhaskar R/o H.No. 23-4-598, Sudha Nagar, Hanamkonda, Warangal.

Please take Summons that the above suit is posted to 20-11-2023 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 20-11-2023 by 10.30 AM. In person or through an Advocate to answer the claim, falling which the matter will be heard and decided in your absence.

Date: 18-10-2023

(BY ORDER OF THE HON'BLE COURT)

Sd/- **Bh. Nageswar Rao** ADVOCATE,
H.No. 16-4-1114, Shivanagar, Warangal.

## 'అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు'

కరీమాబాద్, అక్టోబర్ 18: ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 18వ డివిజన్‌కు చెందిన బీజేపీ యూత్ నాయకులు వస్కుల అజయ్, వారి మిత్ర బృందం శ్రవణ్, రంజిత్, సందీప్ బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీజేపీపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాబు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ నాయకులకు బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Ushakoyala Prakash, S/o: Mogilaiah, Age: 52 years, Occ: Agriculture, R/o: Raikal V&P V-Saidapur mandal Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

In Bheemadevarapally Revenue village shivar in survey number 188/7, a vacant house plot to an extent of 349.33 square yards, its equivalent to 292.03 square meters within the boundaries is situated Bheemadevarapally village post and mandal Hanamakonda dist bounded on:
East: Plot belongs to M. Odelu & Others
West: Vendor's plot & 15 feets Way
North: Plot belongs to Purchaser
South: Plot belongs to Purchaser
Is situated Bheemadevarapally village post and mandal Hanamakonda dist.
Date: 17-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

# రాహుల్‌గాంధీపై మంత్రి ఎర్రబెల్లి ఫైర్

**60 ఏళ్ల పాలనలో ములుగుకు ఏం చేశారని ప్రశ్న**

హనుమకొండ, అక్టోబర్ 18: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి ఫైర్ అయ్యారు. బుధవారం ములుగులో నిర్వహించిన కాంగ్రెస్ సభలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొనగా, 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం చేసారో ఇక్కడి ప్రజలకు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. వారి పాలనలో ఏనాడైనా ములుగు గురించి పట్టించుకోవడం, మాట్లాడిన సందర్భాలు ఉన్నాయా అని మంత్రి ధ్వజమెత్తారు. విభజన హామీల గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించారా అని ప్రశ్నించారు. అలాగే, ములుగు గిరిజన యూనివర్సిటీ, మెడికల్ కళాశాల మంజూరుపై మాట్లాడారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వనదేవతలైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు కాంగ్రెస్ హయాంలో జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రామప్పను ఎందుకు పట్టించుకోలేదన్నారు. బీఆర్‌ఎస్, సీఎం కేసీఆర్ కృషితోనే రామప్పకు యునెస్కో గుర్తింపు రావడంతోపాటు అంతర్జాతీయ వారసత్వ సంపదగా గౌరవం దక్కిందని స్పష్టం చేశారు. ములుగును జిల్లా చేసింది కూడా సీఎం కేసీఆరేనని గుర్తుచేశారు. ములుగులో మెడికల్ కాలేజీ, జిల్లా హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి, ఏటూరు నాగారాన్ని డివిజన్ కేంద్రం చేసి పరిపాలనను ప్రజల ముంగిట్లోకి తెచ్చింది సీఎం కేసీఆర్ కాదా అన్నారు. ములుగు ప్రజల ఆకాంక్షను గౌరవించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. బీడువారిన అటవీ ప్రాంతం ఈరోజు పచ్చని తోరణంలా మారిందన్నారు. ఇంటర్నేషనల్ టూరిజం కేంద్రంగా నేడు ములుగు నిలిచిందన్న మంత్రి ఎర్రబెల్లి గుర్తుచేశారు. ఎన్నికలప్పుడు వచ్చే వారిని ఇక్కడి ప్రజలు నమ్మరన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Kazipet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Pitta Ramya S/o Pitta Veeraswamy Resident of H.No. 3-14-61, Krishna Colony, Hanamkonda, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot No. 72 (Part) to an extent of 108.88 Sq.yds or 91.03 Sq.mts in Sy.No. 209/A of Hanamkonda Revenue Village and Mandal, Hanumakonda District, Within the limits of Greater Warangal Municipal Corporation, Revenue District Hanumakonda, Registration District Warangal and it is in the Jurisdiction of the Joint Sub-Registrar, Warangal (R.O) and it is bounded by East: Plot No. 72 Part, West: 40'-0" Wide Road, North: 40'-0" Wide Road, South: 30'-0" Wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# చాటింపు గొప్పగ.. సభ చప్పగ..

- ములుగు సభలో పసలేకుండా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రసంగం
- హిందీలో ఒకటి.. తెలుగులో మరోటి చెప్పడంతో అర్థం కాక సభికుల అయోమయం
- రాహుల్ గాంధీ మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన జనం

ములుగు, అక్టోబర్18 (నమస్తేతెలంగాణ): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామాంజాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బుధవారం సాయంత్రం నిర్వహించిన సభ పరిస్థితి 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' అన్న చందంగా మారింది. చాటింపు గొప్పగా ఉన్నా.. సభ చప్పగా సాగడంతో ప్రజల నుంచి స్పందన కరువైంది. తెలంగాణ ప్రాంతంపై ఆవగింజంతైనా అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీల ప్రసంగాల్లో ప్రసలేకపోవడం, వారు హిందీలో ఒకటి చెబితే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలుగులోకి అనువదిస్తూ మరోటి చెప్పడంతో సభకు వచ్చినవారు బిత్తరచూపులు చూశారు. పసలేని ప్రసంగాన్ని వింటూ మహిళలు 'దేవుడా రాములా' అంటూ అర్థం కానిముచ్చట్లను కాసేపు విన్నారు. ఎంత విన్నా సొంపుగా లేదని అనుకున్నారో ఏమో రాహుల్ ప్రసంగిస్తుండగానే మహిళలు బయటకు వెళ్లిపోయారు. ప్రజలు వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆపేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆగండంటే ఎక్కడ చీవాట్లు పెడుతారోనని ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండిపోయారు.

### ఎందుకు వచ్చినట్లు.. ఏం చెప్పినట్లు?

రామప్పకు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వస్తున్నారని బీరాలు పలికిన కాంగ్రెస్ నాయకులకు ప్రజలు ఊహించని షాక్ ఇచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడుతున్న క్రమంలోనే వెళ్లిపోయి హస్తం నేతలను అవాక్కయ్యేలా చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సైతం ప్రియాంక మాట్లాడుతున్న క్రమంలోనే వేదిక దిగి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో ప్రధానులుగా పనిచేసిన పలువురి పేర్లను ప్రస్తావించి తెలంగాణ నుంచి ఐదేళ్లపాటు ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహారావు పేరును ప్రస్తావించకపోవడం తెలంగాణపై ఆమెకున్న వివక్షకు అద్దంపట్టింది. 'అసలు వీళ్లు ఎందుకు వచ్చినట్లు..? ఏం చెబుతున్నట్లు?' అంటూ చాలామంది గందరగోళానికి గురయ్యారు. ట్రాన్స్‌లేషన్ బాధ్యతను ఉత్తమ్‌కుమార్ తీసుకోగా ఆయన కూడా ప్రజలను అయోమయానికి గురి చేశారు. తెలంగాణలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలను అందించినా విషయం తెలియకుండానే ప్రియాంక గాంధీ పోడు పట్టాల పంపిణీని ప్రభుత్వం వదిలివేసిందని అవగాహన లేని మాటలు మాట్లాడారు. ప్రియాంక గాంధీ రెండు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసే క్రమంలోనూ గండ్ర సత్యనారాయణరావు వేదికపైకి రాలేదు. ఒకట్రెండు సార్లు రేవంత్‌రెడ్డి పిలిచినా అందుబాటులోకి రాలేదు. దీంతో ప్రజలు గండ్ర ఎందుకు వేదికపైకి వెళ్లలేదని చర్చించుకున్నారు. ములుగు అభ్యర్థి సీతక్క రెండు, మూడు రోజుల నుంచి రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వస్తున్నారు.. వరాల జల్లులు కురిపిస్తారని చేసిన డప్పు చాటింపు ముచ్చట్లు తుస్సుమన్నాయనే చెప్పవచ్చు. ప్రజలకు ఏం కావాలి, వారి అవసరాలు ఏమిటని గుర్తెరుగని కాంగ్రెస్ నాయకులు, సభ మమ అనిపించారని వచ్చినవారు గుసగుసలాడుకుంటూ ఇంటి దారిపట్టడం కనిపించింది.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Ushakoyala Chandrakala, W/o: Ushakoyala Prakash, Age: 43 years, Occ: Household, R/o: Mulkanoor V&P Bheemadevarapally mandal Karimnagar dist (presently in Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

In Bheemadevarapally Revenue village shivar in survey number 55, a vacant house plot to an extent of 200.00 square yards, its equivalent to 167.23 square meters within the boundaries is situated Bheemadevarapally village post and mandal Hanamakonda dist bounded on:
East: GP Road
West: GP Road
North: Vendor's Land
South: Vacant Plot belongs to T. Rathnakar Swamy
Is situated Bheemadevarapally village post and mandal Hanamakonda dist.
Date: 17-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Nagilla Ravi, S/o: Komuraiah, Age: 37 years, Occ: Agriculture, R/o: H.No. 1-1/19, Mallaram village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that the house with open place admeasuring 82.34 Square yards or 68.84 Square meters, RCC ground floor plinth area 471.22 Square feets, bearing H.No. 1-1/17, within the boundaries on:
North: Open place of Nagilla Laxmaiah
South: CC Road
East: Open place of Nagilla Saraiah
West: Open place of Nagilla Prabhakar
Is situated at Mallaram village Bheemadevarapally mandal of Hanamakonda dist.
Date: 18-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866